# బొమ్మ



రామచంద్రం

చిత్రకళా ప్రదర్శన ఆ వారానికి చివరి రోజు.

ఆదివారపు సాయంత్రం కావడాన మామూలుగా కంటె కొంచెం ఎక్కువగానే వస్తున్నారు జనం.

విశాలమైన స్టేడియం ఆవరణలో తడికెలతో చిన్న చిన్న స్టాల్స్. ఒక్కొక్క దానిలో ఒక్కొక్క చిత్రకారుడి రచనలు. అదృశ్యంగా మంచి సంగీతం ప్రసారం చేయబడుతూంది.

స్టాల్స్‌లో చిత్రకారులు కూర్చుండీ చిత్రాల ప్రశస్తిని చూపరులకు వివరిస్తూ విక్రయ ప్రయత్నాలు చేస్తున్నారు.

మహాగతమున్న చివ్వకే అక్షరాల బోర్డుకి దూరంగా ఆవరణలో ఓ మూల స్టాల్‌లో అయిదారు చిత్రాల నడుమ తనూ ఓ బొమ్మలా కూర్చున్న సీమా గంటల తరబడి కూర్చోవడాన కలిగిన విసుగుని పోగొట్టు కుందుకు కన్నట్టు తల విదిలించుకుంటూ లేచి నిలబడి ఒక్కసారి చుట్టూ కలయజూసింది. తన స్టాల్ వైపు ఎవరూ రావడంలేదని గ్రహించడంతోనే వచ్చేవారికి సీమా కళ్ళు నిరాశతో నిండిపోయాయి. మెడ వెనుక చెదరిన జుత్తుని మునివేళ్ళతో సవరించుకుంటూ, పెదవులపై అలిపించిన పూకరకం లిప్‌స్టిక్‌ని నాలిక చివరతో తడిచేసుకుంటూ అలాగే నిలబడింది సీమా, సొరుఖాతి ప్రదర్శిస్తున్న కళ్ళతో తన చుట్టూ చేరుతున్న

అనన్య సామాన్య ప్రచారంగల తెలుగు వారపత్రిక
ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక

మీ చర్మాన్ని మీగడవలె మృదువుగ
చేసి మీ వర్చస్సును ఇనుమడింప జేస్తుంది.
మైమరపింప జేసే చందన పరిమళం
మధురస్వప్నం మాదిరి మిమ్ము
ఆవరిస్తుంది ... ఓహో!
ఇది నిజంగా ఆహ్లాద కరమైనది!

బెంగాల్ కెమికల్ వారి

గోల్డెన్
శాండల్‌వుడ్ సబ్బు




కాస్మెటిక్స్ డివిజన్
బెంగాల్ కెమికల్
కలకత్తా – బొంబాయి – కాన్పూరు – ఢిల్లీ – మద్రాసు

జమ్మివారి లివర్‌క్యూర్
పిల్లల లివర్, స్ప్లీన్ వ్యాధులకు



బిడ్డల లివర్ జబ్బులకు నమ్మకమైన ఔషధము

- లివరు సంబంధమైన లోపాన్ని చక్కబరుచును
- ఇన్ఫెక్టివ్ హెపటైటిస్ కేసులలో ఉపయోగపడును
- టానిక్‌గ పనిచేయును
- పెరుగుదలను, చురుకుదనాన్ని పెంపొందించును

వివరములకు :

సోల్‌కన్సెషనైర్స్: మెస్సర్స్. జమ్మి వెంకటరమణయ్య అండ్ సన్స్,
1—8—522/18-ఏ, చిక్కడపల్లి (స్వరాజ్య హోటల్‌కు వెనుక)
ముషీరాబాద్ పో. ఆ., హైదరాబాద్ - 20 (ఆం. ప్ర.)

ఉపయోగించండి: జమ్మివారి మిల్క్ ఆఫ్ మెగ్నీషియా - అమ్లహారిణి మరియు మృదువిరేచనకారి.
"షూకో" కోరింత దగ్గుకు. న్యూట్రిటోన్ ఆకలి పుట్టించి జీర్ణశక్తిని పెంపొందించు టానిక్.
తయారుచేయువారు : జమ్మి ఫార్మస్యూటికల్ ఫ్యాక్టరీ, మద్రాసు – 26. 2

చిత్రాల వంక చూస్తూ. వేడి లేని సూర్యకిరణం ఒకటి ఆమె చెక్కిలిపై సూటిగా పడుతూ ఆమె అందాన్ని కొంచం హెచ్చుచేస్తూంది.

భుజాలను నగ్నంగా ప్రదర్శిస్తున్న స్లీవ్‌లెస్‌జాకట్టూ, మోకాళ్ళ దిగని స్కర్టూ, కత్తిరించబడిన జుట్టూ, పెదవులపై లిప్‌స్టిక్ — సీమాను తెలుగు దేశపు అమ్మాయి అనుకోవటం కష్టం. కాని. . .

పద్దెనిమిదో ఏడు నిండేవరకూ విశాఖపట్నంలోనే జీవితం గడిపింది సీతామహాలక్ష్మి. అక్కడే చదువు కుంది. ఆ రోజులలో . . . ఆమె తల్లి తన వయసులో ఏ స్త్రీ చేయరాని నేరం చేసింది. అప్రతిష్ఠ భరించలేక తండ్రి దేశాలపాలయ్యాడు. తలిదండ్రుల నేరాల ఫలితాలను ఒంటరిగా భరించవలసి వచ్చింది సీతామహాలక్ష్మికి. ప్రజలచేత చిన్నచూపు చూడబడుతూ కాలం గడపడం దుర్భరంగా తోచి, ఎన్నో కలలను తోడుచేసుకుని, ఏదో ఆశతో హైదరాబాద్ వచ్చేసింది సీతామహాలక్ష్మి.

ఆకాశంలో నిండు జాబిల్లిలా ఆశగొలిపింది రాజధాని నగర జీవితం తొలిరోజుల్లో. కార్లలో తిరగాలనీ, భవనాలలో వైభవంగా జీవించాలనీ తీపి కలలు కంది సీతామహాలక్ష్మి. కాని . . . కొద్ది రోజులలోనే కలలపూత కరిగిపోయి జీవితపు వాస్తవిక స్వరూపం బయటపడి పోయింది అనుభవాల రాపిడికి వేడికి. ఆమె కలలన్నిటినీ నిజ జీవితపు అనుభవాలు నిర్దాక్షిణ్యంగా కత్తిరించి వేయగా, రేపనేది సమస్యగా పరిణమించే అభాగ్యుల కోవలోకి అయిష్టంగానే చేరవలసి వచ్చింది. ఆ సమస్యను జయించడానికే సీతామహాలక్ష్మి వందరూపాయల జీతం కోసం ప్రతి సాయంత్రమూ బార్‌లో కుప్పిగంతులువేసే ఉద్యోగంలో చేరవలసి వచ్చింది. ఉద్యోగ నిర్వహణకోసం కట్టూ, బొట్టూ, జుట్టూ తోపాటు పేరుకూడా మార్చుకోక తప్పింది కాదు. అందుకే సీతామహాలక్ష్మి సీమా అయింది.

కలలకూ జీవితానికీ మధ్య కల వ్యత్యాసం సీమాకు బాధాకరంగానే కనిపించసాగింది. 'చేదు'బతుకును కలల జీవితాన్ని చేసుకోవాలంటే మార్గం ధనమే అని ఆమె కప్పటికే అర్థమైపోయింది. డబ్బు సంపాదించటం కోసం ఓ కంపెనీలో టైప్‌చేయడం, పోస్టాఫీసుల వద్ద ఉత్తరాలూ అడ్రసులూ వ్రాయడం, తను నివసించే గల్లీలో స్త్రీలకు కుట్టుపనులు చేయడమూ— ఎన్నో మొదలుపెట్టింది. అయినా ఆమె సమస్య ఆట్టే పరిష్కరించబడలేదు. కలలకూ, నిజానికీ మధ్య ఉన్న అంతరం ఏమాత్రమూ తగ్గలేదు. ఊహలలో జీవితం ఆమెను ఊరించడం మానలేదు. పరిస్థితులతో రాజీపడలేని సీమా, గతంలో తను కన్న కలలు విరిగిన పాలలా విఫలమైపోతున్నాయని విచారించేది. ఓ క్షణం తీరికా, కొంచం ఏకాంతమూ దొరికితే చాలు మనోనేత్రం ముందు మధుర స్వప్నాలు సృష్టించుకునేది. జీవితపు చేదుమాత్రను కలలతో తీపిపూత వేసుకునేది. ఆ వర్ణ స్వప్నాలలో లభించే అవాస్తవిక సౌందర్యానికీ, కృతక ప్రశాంతికీ ఆమె దాదాపు అలవాటుపడిపోయింది. ఆమె జీవితాని కా కలలే వినోదమూ, విరామమూ అయిపోయాయి.

**వాన వడి వెలిసి, నీరెండ ఆవరించుకుంటున్న ఓ సాయంత్రం టాంక్ బండ్ వద్ద ఒంటరిగా కూర్చుని**

పరిసరాలను మరిచి కలలు కంటూ, వాటి అనుభూతులకు ముఖంలో వెలుగు నింపుకుంటున్న క్షణాలలో . . . ఆమెకు తెలియదు తన నొక వ్యక్తి తదేకంగా పరిశీలిస్తూ ప్రక్కనే కూర్చున్నాడని.

దిగంతాల అవతలికి చూస్తూ నిశ్చలంగా కూర్చున్న ఆమె మూర్తి అతన్ని ఎంత చలింపజేసిందో — "చూడండి, మీ రెవరో నాకు తెలియదు. ఒక నిజం చెప్పకుండా నన్ను నేను విగ్రహించుకోలేక పోతున్నాను. విచిత్రమూ, విలక్షణమూ అయిన సౌందర్యం మీలో ఉంది. దాన్ని గుర్తించడం కోటి కొకరికి సాధ్యమవుతుం దేమో!" అన్నాడు ఉద్రేకాన్నీ, ఆశ్చర్యాన్నీ వ్యక్తం చేస్తూ.

సీమా ముఖం సిగ్గుతో ఎర్రబడింది క్షణకాలం.

అతని మాట లామెకు కొత్తగా వినిపించాయి. జీవితంలో మొదటిసారిగా సీమాకు తను స్త్రీ అనిపించింది.

మగవారి మధ్య తిరుగుతూ, వారిలా పనిచేస్తూ ఆమె తను స్త్రీ అన్న విషయం మరిచిపోయింది. క్షణికావేశమూ, క్రూరత్వం నిండిన కోర్కెలూ, వీటి కోసం సీమాకు ఆమె స్త్రీత్వాన్ని వక్రంగా గుర్తు చేయాలని ప్రయత్నించిన పురుషులు లేకపోలేదు. కాని . . . వారి నుంచి దూరంగానే ఉండిపోయిం దామె. ఈ క్షణాలలో. . . సౌందర్య ప్రశంస నిండిన అతని మాటలకు స్త్రీ కాకుండా ఉండలేకపోయింది సీమా. ఆమె తనువూ, మనసూ పులకరించి సిగ్గుతో కనురెప్పలు వాల్చుకుం దామె. "నిజంగా?" ఎలాగో అడిగిం దామె.

"అవును." నొక్కిచెప్పా డతను.

"నా పేరు సీమా. ఓ కంపెనీలో పార్ట్ టైమ్ టైపిస్ట్‌ని. మీరు . . ." అడగకుండా ఉండలేక పోయిం దామె.

"నే నో మనిషిని." నిరాశా, నీరసమూ నిండిన స్వరంతో చెప్పసాగా డతను. "చిన్నప్పటినుంచీ చిత్ర కళాభ్యాసమే ఊపిరీ, జీవనధ్యేయమూ అయింది. ఎందరు ఎలా చెప్పినా వినకుండా కళోపాసనలోనే కాలం గడిపాను. కళద్వారానే ఉజ్జ్వల భవిష్యత్తు సృష్టించుకోవాలనుకున్నాను. నా గురించి చింతిస్తూనే కన్ను మూశారు మా నాన్న. బొమ్మలు గీయడం కంటె ఏ ప్రయోజకత్వమూ లేదు నాలో . . ."

తన అందాన్ని గుర్తించిన వ్యక్తి చిత్రకారుడని తెలియగానే సీమాకు తనపై తనకే గర్వమూ, అతని పట్ల కుతూహలమూ పెరిగిపోయాయి.

"మీ పేరు?"

"కిశోర్." కొంచం ఆగి అన్నా డతను. "నే నేమీ పేరున్న చిత్రకారుణ్ణికాను. నా కళ నన్ను ఊహాలలో ఊరిస్తుందే తప్ప నా కలల నెంతమాత్రమూ నిజం చేయడం లేదు. ఆశల అవధులనుంచీ, కలల అంచుల నుంచీ వాస్తవంలోకి రావాలని ప్రయత్నించడంకూడా చేతకావడంలేదు. జీవితంలో చిత్తుగా ఓడిపోతున్న చిత్రకారుణ్ణి.

జీవితంపై విరక్తి. కళపై ప్రేమ.

ద్వంద్వంలో కొట్టుమిట్టాడుతూ, ఆరిపోతున్న ఆత్మవిశ్వాసా న్నెలాగో నిలబెట్టుకుంటూ కాలాన్ని జయించలేక జయిస్తున్న అదృష్టహీనుణ్ణి. ఇంతకంటె నా గురించి చెప్పుకుందు కేమీలేదు."

ఆ కళల మనిషిమీద, తనలాగే జీవితంలో ఓడిపోతున్న చిత్రకారుడి మీద సీమా కపరిమితమైన జాలి కలిగింది. ఆవేదన నిండిన అతని మాటలకు ఆమెలో సానుభూతి పెల్లుబికింది.

"మంచి మాడల్ దొరికి, కొన్నాళ్లపాటు ప్రశాంతంగా, దీక్షగా పనిచేస్తే . . ."

"నాలో విచిత్రమైన సౌందర్యం ఉందన్నారు. నేను మీకు మాడల్‌గా నిలుచుంటే మీ కలలూ, కళా ఫలిస్తాయన్న నమ్మకం మీ కుందా?"

"బహుశా . . ." అన్నాడు కిశోర్ నిర్లిప్తంగా.

సీమా హృదయం గర్వంతోనూ, ఆనందంతోనూ నిండిపోయింది. ఒక చిత్రకారుడి సృష్టికి ప్రతీకకావడం అన్న ఆలోచన ఆమెను ఉక్కిరి బిక్కిరి చేసింది. అతని కళకు ఆధారం కావడం అన్న విషయం ఆమెకు గర్వం కలిగించింది.

భవిష్యత్తుపై ఆశలతో వర్తమానాన్ని బరువుగా



వసంతం
చిత్రం—"అయాస్య" (గుంటూరు)

నెట్టుకువస్తున్న వారే ఇద్దరూ. అందుకే చాలా త్వరగా సన్నిహితులై పోయారు.

స్థిరత్వమూ, నూటిదనమూ విలుప్తమయిన జీవితాలు రెండూ తమకు తెలియకుండానే ఒక విచిత్ర పరిధిలో బంధించుకోబడసాగాయి. జీవన విధానంలోని సారూప్యం వారిని ఆత్మీయులుగా చేసింది.

మాడల్‌గా నిలుచోడంలోని ఆకర్షణా, గర్వమూ త్వరలోనే కరిగిపోయినా, సీమా అతనికి దూరం కాలేదు.

అభీష్టానికీ, ఆశయానికీ విరుద్ధంగా ఎన్నో పనులు చేయవలసి వచ్చేది కిశోర్‌కి. సినిమా పోస్టర్లూ స్లైడులూ వ్రాయడం, సైన్‌బోర్డులు తయారు చేయడం, నాటకాలలో పాత్రలకి మేకప్ ఇవ్వడం — ఇవన్నీ అతని కెంతమాత్రమూ మనస్కరించేవికావు. పగలంతా శ్రమించి తయారుచేసిన గ్లాస్ పెయింట్‌ని ఓ పూట భోజనానికని కారుచవకగా ఇచ్చెయ్యవలసి వచ్చేది. రేపటి చిత్రానికి రంగులు కొనడంకోసం ఇవాళ గీసిన కళాఖండాల్ని అతి తక్కువ వెలకి అమ్మవలసి వచ్చేది. అటువంటి పరిస్థితులలో అతనెంత బాధపడతాడో స్వయంగానే గ్రహించిన సీమా అతని మనోవైకల్యాన్ని పోగొట్టేందుకు తీయని కబుర్లు చెబుతూ వెన్నెలలో పబ్లిక్ గార్డెన్స్‌కో, టాంక్‌బండ్‌కో తీసుకువెళ్లేది. తనుకూడా తప్పించలేని పరిస్థితి అయితే అతను చూడకుండా ఓ నిట్టూర్పు, రెండు కన్నీటి బిందువులు వదిలేది సీమా.

రెండు చపాతీలతో ఇద్దరి కడుపులూ నింపుకున్న పూటలూ, వెన్నెలంతా టాంక్‌బండ్‌మీదే గడిపిన రాత్రులూ వాళ్ల స్నేహంలో ఎక్కువే ఉన్నాయి.

ప్రదర్శనకోసమని ప్రత్యేకంగా ఓ చిత్రం గీశాడు కిశోర్. దానికి మాడల్ సీమాయే. ఉదాత్తమైన భావాలకు రూపకల్పనచేసి గీసిన ఆ చిత్రంపై కిశోర్ చాలా నమ్మకం పెట్టుకున్నాడు. అది అత్యుత్తమ కళాఖండమని ఆమెకూ అనిపించింది. అంత గొప్ప చిత్రం గీసినందు కామె అతన్ని చాలా ప్రశంసించింది. అభినందించింది.

స్టాల్‌కు అద్దె చెల్లించటం అన్న సమస్య — అంత వరకూ సీమా చేతినున్న రిస్ట్ వాచీ తీర్చింది. ఆ ప్రత్యేక చిత్రంతోపాటు మరో నాలుగు చిత్రాలను స్వయంగా స్టాల్‌లో అమర్చింది సీమా. అతని తరఫున ఆమే స్టాలులో కూర్చుందుకు సిద్ధపడింది.

* * *

ప్రదర్శన ముగిసేందు కిక కొన్ని నిమిషాల కంటె వ్యవధి లేదు.

కిశోర్ చిత్రాలను చాలా మంది మెచ్చుకున్నారు. కాని వాటిలో ఏ ఒక్కటీ ఎవరూ కొనలేదు.

అమ్ముడుకాని ఈ బొమ్మలు కిశోర్ మనస్సు నెంత ఖేదపరుస్తాయో? తన బొమ్మల పట్ల ఎన్నో విశ్వాసాలు పెంచుకున్న అతన్నీ పరాజయం ఎంత కుంగదీస్తుందో? కల్లా కపటమూ ఎరగని అమాయికుడు కిశోర్‌ని ఈ అపజయం ఎంత తల్లక్రిందులు చేస్తుందో!

ఆలోచనలతో తల వంచుకుని నిలబడిపోయింది సీమా.

"మేడమ్!"

తల ఎత్తి చూసింది సీమా. ఎదురుగా ఇద్దరు నిలబడి ఉన్నారు. ఒకతను సిల్కుచొక్కా, సిల్కుపంచె — ఓ పిల్లజమీందారులా ఉన్నాడు. రెండవ వ్యక్తి పెద్ద తలపాగా, కళ్లకు సుర్మా, దట్టంగా గడ్డమూ— వీటితో పంజాబీని స్ఫురింపజేస్తున్నాడు.

యాంత్రికంగా ప్రత్యేక చిత్రమూ, మరొకటీ అందించింది సీమా.

"చూడండి, సాబ్. ప్రేమ తత్వాన్నంతటినీ నింపి గీసే డీ చిత్రాన్ని. లైన్స్‌లో అందంలేదు. షేడ్స్‌వల్ల లేని అందాలు కనిపిస్తున్నాయి. ప్రేమ ఇంతేగా? ఆకర్షణ భాగం అధికం ... ప్రేమలో నిజంగా సౌందర్యం ఉండకపోవచ్చు. ఆ భావాన్నే ఈ లైన్సూ, షేడ్సూ . . ."

ఆశ్చర్యంగా చూసింది సీమా.

సూదులవంటి కళ్లతో సూటిగా చిత్రాన్ని చూస్తున్నాడు పంజాబీ. అతని ఆకుపచ్చని తలపాగా కొంచెమే మెరుస్తూంది.

"ఉత్తమ కళాఖండం. మంచి ప్రేమ కానుకగా పనికివస్తుం దీ చిత్రం. మీ వంటి జమీందారుల వద్ద ఉండితీరవలసిన చిత్రం."

విలాసంగా సీమావంక చూస్తున్నాడు పిల్ల జమీందారు.

అతని వైఖరిచూస్తే చిత్రాన్ని కొంటాడేమో అన్న ఆశ కలిగింది సీమాకు.

ఆ పంజాబీ చిత్రంలోని గూఢార్థాన్ని, విశిష్టతనూ అవలీలగా చెబుతూంటే అతనెంతటి చిత్రకారుడో అనిపించసాగిం దామెకు. అతని ముఖం చూడాలని విఫల ప్రయత్నంచేసి విరమించుకుంది.

"ఎంతకు కొనవచ్చు?" నవ్వుతూ అడిగాడు జమీందారు.

"చిత్రం విలువలు పరిశీలించగలముకాని, ఖరీదు కట్టే షరాబుని కాను. కళకు విలవేత్తప్ప ఖరీదుండదు. కళాకారుడి కన్యాయం చేయకుండా ఉండాలంటే . . . అతన్ని గౌరవించాలనిపిస్తే . . . రెండువేలపైన ఎంత ఇచ్చినా మంచిదే."

తుళ్ళిపడి చూసింది సీమా.

తన పని అయిపోయినట్లు సెలవు తీసుకుని వెళ్ళిపోతున్నాడు పంజాబీ.

"మూడు వేలు . . . బొమ్మ ఇస్తారా?" ఇంగ్లీషులో అడిగాడు జమీందారు.

సీమా తడబడింది. తనూ, కిశోరూ ఆ చిత్రానికి మూడు వందల కంటె ఆశించలేదు. మూడువేలు! ...

"మరొక వెయ్యి తీసుకుని చిత్రాన్ని పాక్‌చెయ్యి." హుందాగా అన్నాడు జమీందారు, ఆమె కాదంటున్న నమ్రతతో నవ్వుతూ ఆమెవంక చూస్తూ.

రసీదు రాసి, చిత్రాన్ని పాక్‌చేసి అందించింది సీమా మాట్లాడకుండా.

"మీ పేరు?" అడిగాడు జమీందారు.

"సీమా"

"తమాషాగా ఉంది పేరు! చూడండి మిస్. చాలా అపురూపమైన చిత్రం లభింపజేశారు. చాలా కృతజ్ఞతలు. ఓ అమ్మాయి కనిపిస్తే ఏం ప్రేమకానుక ఇవ్వాలో అని సతమతమౌతున్నాను చాలా రోజులుగా. మీరు నా సమస్య తీర్చారు.

ఈ సంతోష సమయంలో . . . నాతో టీ తీసుకుందుకు మీకేమైనా అభ్యంతరమా?"

ఆ చిరునవ్వుకి అంగీకరించకుండా ఉండలేకపోయింది. అతని అభ్యర్థన కాదనలేకపోయింది.

"పెట్ స్పెషల్ . . . ఉండండి . . . ఇవి కిశోర్ కంటపడేయమని ప్రదర్శనా నిర్వాహకులకు ఇచ్చివస్తాను." డబ్బు, మిగిలిన చిత్రాలు తీసుకుని వెళ్లిం దామె.

* * *

స్టూడియో అనబడే ఆ మారు మూల చీకిగదిలో ఒంటరిగా కూర్చున్నాడు కిశోర్. నీరసంగా వెలుగుతున్న దీపం. మేఘాలు నిండిన ఆకాశంలా కలుషితమై ఉంది అతని ముఖం. వెయ్యి నేరాలు చేసినట్లుంది అతని వైఖరి. ఆవేశంగా తల పట్టుకుని బోర్డుమీద సగం గీయబడి ఉన్న చిత్రాన్ని చూస్తున్నా డతను.

కొన్ని క్షణాలు . . . చిత్రాన్ని నిలువునా చీరేశాడు. డ్రాయింగ్ బోర్డ్ పక్కనున్న ఈజిల్‌ని కసితీరా మూలకి విసిరేసి, నిలువునా వణికిపోతూ కూలబడి ఉండిపోయాడు.

మళ్లీ కొన్ని నిమిషాలు

ఆవేశంగా లేచి కాగితమూ, కలమూ అందుకున్నాడేదో స్ఫురణకు వచ్చినట్లు.

"సీమా!" ఉద్రేకంగా వ్రాయసాగాడు. "నేను నేరం చేశాను. చెప్పరాని నేరం చేశాను. నువ్వుకూడా క్షమించలేవేమో! నా గురించి నీ వెలా ఊహించుకుంటావో నాకు తెలుసు. అంతరాంతరాలలో మనం చాలా సన్నిహితులమనీ నాకు తెలుసు.

నువ్వు నాపై పెంచుకున్న విశ్వాసాలని కూలదోశాను. నా విలువలను నేనే చేతులారా నాశనం చేసుకున్నాను. నాకు నేనే ద్రోహం చేసుకున్నాను. ఇదంతా నీ సమక్షంలో విపులంగా చెప్పగలిగే ధైర్యం లేక, పెద్ద ఉత్తరం వ్రాస్తున్నాను.

మధ్యాహ్నం...ఒంటరితనం.

భయంకరమైన క్షణాలు.

'నీ చిత్రాలు అమ్ముడు పోయేందుకు ఆట్టే సమయం లేదు. అటువంటి అవకాశాలు కనిపించడం లేదు. ఏం చేయదలుచుకున్నావ్ మరి నువ్వు?' అంతరాత్మ ఎదట మౌనందాల్చాను.

'అన్ని సమస్యలూ కాలమే పరిష్కరిస్తుందనుకుంటే, అది అవివేకం. దేనికైనా మానవయత్నం కూడా ఉండాలి.' రెట్టించింది అంతరాత్మ.

మళ్ళీ నిరుత్తరుడినయ్యే మిగిలాను.

'చిత్రాల ప్రతిభ గుర్తించబడాలంటే, ముందు చిత్రకారులు కీర్తించబడాలి.'

---

**తన సౌందర్యాన్ని మనఃపూర్తిగా ప్రశంసించే పురుషుడు ఎదురైనపుడు స్త్రీ హృదయం పులకరిస్తుంది నిలువెలా స్త్రీత్వంతో నిండిపోతుంది కలలకు వాస్తవానికి మధ్య గల అగాధాన్ని దాటి కలను వాస్తవం చేసుకోవాలని ప్రయత్నిస్తుంది**

---

'నీ మాటలు నా కర్థంకావటం లేదు.' చిరాగ్గా అన్నాను.

'అందుకే నువ్వు వట్టి అమాయకుడివి, అప్రయోజకుడివి. చిత్రం మంచిది గీసినంతమాత్రాన చాలదు. చిత్రకారుడికి ప్రతిభకంటె పేరు ముఖ్యం. ప్రముఖులు ప్రశంసిస్తేనే నీ ప్రతిభ గుర్తించబడుతుంది.'

'ప్రతిభ ఉంటే పబ్లిసిటీ అవసరంలేదు.' ధైర్యంగా అన్నాను.

'ఆ రోజులు మారిపోయాయి. ఆ సూత్రాలూ న్యాయాలూ పాతకాలానివి. ఈ రోజుల్లో పబ్లిసిటీది ప్రథమస్థానం. కీర్తికీ, ఐశ్వర్యానికీ అడ్డదారులే అన్నీ— ఋజుమార్గా లేనాడో మూసుకుపోయాయి.'

'అయితే నన్నేం చెయ్యమంటావు?' కోపంగా అడిగాను.

'కర్తవ్యం బోధిస్తాను, విను. సంఘంలో పెద్దలందరి వద్దకూ పోయి వాళ్ళ ముందు నిన్ను నువ్వు పొగడుకోవడం ప్రారంభించు. తెలివిగా వాళ్ళని ఆశ్రయించి మంచి చేసుకోగలిగితే, తరవాత వారు నిన్ను [illegible] పొగుడుతూంటారు. నువ్వు గొప్పవాడివౌతావు త్వరలో.'

'అది నా తరమూ కాదు, అవసరమూ లేదు.'

ఫక్కున నవ్వింది అంతరాత్మ. 'అయితే నీ గతి ఏనాటికీ ఇంతే. నువ్వూ, నీ కళా, నీ కలలూ నశించిపోక తప్పదు. నీ తోటి కళాకారు లెలా వెలిగిపోతున్నారో చూడు. మొన్ననే నీ మిత్రుడి సాదా చిత్రం లండన్‌లో వెయ్యి పౌండ్లు సంపాదించింది. నిజంగా నీ కంటె ప్రతిభాశాలి కా డతను. వాళ్ళ కున్నదీ, నీకు లేనిదీ ఒకటే—లౌకికజ్ఞానం. నీ అత్యద్భుత కళాఖండం స్టాల్‌లో దిగులుగా వేలాడుతూంది కొనుక్కునే నాథుడు లేక.'

'చిత్రం విలువ నిర్ణయించేది డబ్బు కాదు.' కటువుగా అన్నాను.

'మనుషుల విలువలనే నిర్ణయించగలుగుతూంది డబ్బు. మనిషి గీసిన బొమ్మలు మనిషికంటె ఎక్కువేమీ కావు. జీవితానికీ కళకీ మెరుగులు తీర్చగలిగేది ధనమే. నువ్వంగీకరించకపోయినా ఇది నిజం. నేటి నిజం.'

అయోమయంలో పడిపోతున్నాను. అంతరాత్మకెదురు చెప్పగలిగే శక్తి నాలో క్రమక్రమంగా విలుప్తమై పోతూంది. ఆ మాటలు అబద్ధాలని కొట్టి పారెయ్యలేక పోతున్నాను.

అవి క్రూరమైన క్షణాలు. వాటికి పైశాచికశక్తి ఉంది.

నన్నావరించుకుంటున్న బలహీనతను వినియోగించుకుంటున్నట్లు మళ్ళీ తన భయంకరమైన గొంతు విప్పింది అంతరాత్మ. 'గతించిన జీవితాన్ని పునరావలోకనం చేసుకుంటే నువ్వెంత సుఖపడ్డావో నీకే అర్థమౌతుంది.

బొమ్మ గీయాలన్న ఆవేశానికి, రంగులు కొనలేని అసమర్థత అవరోధం! మోడల్‌కి ప్రతిఫలం ఇవ్వలేని అశక్తత. సీమా అంటే మనసులో ఇష్టం. పేదరికం మూలంగా పెళ్లి చేసుకోవాలన్న ఆలోచనని వాయిదా వేసుకున్నావు. నీ కళ దానిపట్ల నువ్వు పెట్టుకున్న పవిత్రవిశ్వాసాలు నీ కేం ఒరగబెట్టాయ్?

ఒక్కసారి కళ్ళు తెరిచి నీ చుట్టూ ఉన్న నిజాలు గ్రహించు. వాటి కనుగుణంగా మసులుకుందుకు ప్రయత్నించు. జీవితం సరళరేఖ కాదు. ప్రపంచం ఓ చదరంగం. పరమపదసోపానంలాగ పాములను తప్పించుకుంటూ, నిచ్చెనల నందుకుంటూ పైకెగబాకి పోవడమే జీవనన్యాయం. దీన్నే ప్రయోజకత్వం అంటారు. ఇది లేకనే నువ్వు నీ తోటి కళాకారులమల్లే కార్లలో తిరగలేక పోతున్నావు. మేడలు కట్టించుకోలేక పోతున్నావు. సన్మానాలూ బిరుదులూ పొందలేక పోతున్నావు. జీవితమంటే బాధపడటం అని నీకు నువ్వే నిర్వచించుకుంటున్నావు.

కళ కళకోసమే అన్న భ్రమలో కొట్టుకుంటున్నావు నువ్వు! ఆకలనే సమస్య ఎదురుకాకపోతే సైన్‌బోర్డులు వ్రాసేవాడివా? వెగటుకంపు ముఖాలకి మేకప్ చేసేవాడివా? నీ సాటి కళాకారులు తెలివిగా కళను జీవితం కోసం ఉపయోగించుకుంటున్నారు. నువ్వేమో మూర్ఖంగా కళ కళకోసం అనుకుంటున్నావు!

నీపై జాలికొద్దీ ఓ నగ్నసత్యం చెబుతాను, విను. కళ జీవితం కోసం కాని కళకోసం కాదు. జీవితాన్ని మించిన మరో కళ లేదు. కూటికోసమే కోటి విద్యలూ. నువ్వు కళాకారుడివే కావచ్చు కాని కాలాతీతంగా బ్రతకాలనుకోడం వట్టి అవివేకం. నేటి ప్రపంచంలో మనసుకంటె మనిషి ముఖ్యం. మనిషికంటె అర్థమే ప్రధానం. ఈ ప్రపంచంలో మనుగడ సుఖంగా సాగాలంటే ఏ ఎండ కా గొడుగు పట్టక తప్పదు.

ఇవన్నీ చేదునిజాలు. ఆశయాలూ, ఆదర్శాలూ మళ్లీ వినేందు కింపుగా ఉండవు. ఈ నిజాలను మనసులో దాచుకుని, బయటకు మాత్రం మరో రూపం ప్రదర్శించడం నేర్చుకో. నీ జీవితాన్నీ, కళనీ ఉద్ధరించ గలిగేది డబ్బు. అంతకంటె తారకమంత్రం మరొకటి లేదు. ధనవంతుడి చేతిలో రాయి రత్నమౌతుంది. పిచ్చిగీతలు ఉత్తమచిత్రా లౌతాయి. అర్థంలేని పదాలు అద్భుత కవితలౌతాయి.

అన్నివేళలా ఆశలలోనూ, కలలలోనూ జీవించడం వట్టిభ్రమ. కాలాన్నిమించిన విలువ దేనికీ లేదు. చేజారిన క్షణం తిరిగిరాదు. జీవితం కోసం కళ. ఈ వాస్తవాన్ని వెంటనే అమలువరచుకో. అంతేతప్ప కళకోసం జీవితాన్ని నాశనం చేసుకోకు. *నీ చిత్రం అమ్ముడుపోయేందుకు* నువ్వే మార్గం చూసుకో. రసదృష్టి లేని ప్రజలను మోసం చేసినా నేరం కాదు. లే. . లేచి వెళ్లు. . . వెంటనే బయలుదేరు. . .'

ఆ క్షణాలు...బహు భయంకరమైనవీ, అపరిమిత శక్తివంతములైనవీను. అంతరాత్మ ప్రబోధాలకు తల వంచకుండా నిలదొక్కుకోవాలని శతవిధాల ప్రయత్నించి ఓడిపోయాను, సీమా!

నేను పతనమయ్యాను.

కళపై పెంచుకున్న పవిత్ర విశ్వాసాలు ఒక్కసారిగా విరిగిపోయాయి. అంధుడినీ, ఆవేశపరుడినీ అయి పోయాను.

డబ్బు! డబ్బు! డబ్బు! నా అంతర్యంలో కోటి గొంతుల వికృతప్రతిధ్వనులు. మెదడే తప్ప హృదయముందన్న మాటే మరిచి కళకు ద్రోహం చేయడానికే సంసిద్ధుడనై బయలుదేరాను.

పవిత్రమూ, శాశ్వతమూ అయిన కళను తుచ్ఛమూ, అశాశ్వతమూ అయిన ధనం కోసం పణం పెట్టడానికి ఎక్సిబిషన్‌కి బయలుదేరాను. జీవితంలో మొదటిసారిగా పతనం చెందేవాడికి పరిస్థితులుకూడా ప్రోద్బలం చేకూర్చుతాయేమో! ఒక యువజమీందారు తగిలాడు. మాటలతో మంచి చేసుకుని, అతన్ని మన స్టాల్‌వంక నడిపించాను. నువ్వుకూడా నన్ను గుర్తుపట్టలేక పోయావు, సీమా!

ఆకుపచ్చ తలపాగాలో . . . పంజాబీగడ్డంలో . . . నేనే, సీమా!

ఇన్నాళ్లూ ఒకరికి రంగులు వేసిన నేను, ఇవాళ నాకు నేనే రంగులు వేసుకున్నాను. నా బొమ్మని నేనే పొగుడుకున్నాను. చిత్రంతో ఆకర్షించలేక. . . కుట్రతో. . . ఆ జమీందారుని. . .

నీ ముఖం ఎలా చూడగల నిక?

నాకూ నీకూ ఎంత ద్రోహం చేసుకున్నానో! నేను చేసిన నేరం సామాన్యమైనది కాదు. జీవితం కోసం కళని. . .''

ఎవరో తలుపు తడుతున్నారు.

సీమాయే వచ్చి ఉంటుందనుకుంటూ వణికిపోతూ లేచి తలుపు తెరిచాడు.

''కిశోర్. . . మీరేనా?''

''ఊఁ.''

కిశోర్ చేతిలో ఓ బరువైన కవరు పెట్టి వెళ్లి పోయా డతను. లోపలకు నడిచి ఆత్రతగా తెరిచాడు కిశోర్.

''కిశోర్!

ఏనాడూ ఊహించని రెండు సంఘటనలు జరిగాయి ఇవాళ. సంతోషించాలో, విచారించాలో అర్థం కావడం లేదు.

నీ ముందుకు వచ్చి జరిగినది చెప్పే ధైర్యం లేక ఈ ఉత్తరం వ్రాస్తున్నాను విపులంగా.

ఇక కొన్ని నిమిషాలలో ప్రదర్శన ముగియబోతూం దనగా ఓ పంజాబీని వెంటబెట్టుకుని యువజమీందా రొకరు వచ్చారు. మీరు వేషం వేసుకుంటే అచ్చంగా ఆ పంజాబీలా ఉంటారేమో! ఒక్క చూపుతో మన ప్రత్యేకచిత్రంలోని గొప్పతనమంతా గ్రహించి, జమీందారు నా చిత్రం కొనేటట్లు పురికొల్పి వెళ్లిపోయాడు. నాలుగువేలిచ్చి చిత్రాన్ని కొనుక్కున్నాడు జమీందారు. అంతమంచి చిత్రం తనకు లభింపజేసి నందుకు కృతజ్ఞతా సూచకంగా టీకి ఆహ్వానిస్తే అతని వెంట నడిచాను.

అతి విశాలంగా ఉం దతని కారు. ముఖాల కుషన్లసీటు మీద అతని పక్కగా కూర్చున్నాను. ఐశ్వర్యవంతుల జీవితంలా హాయిగా సాగిపోతూంది కారు. ఒకప్పటి నా కల క్షణికంగా అయినా నిజమౌతూందన్న పరవశంలో వెనక్కి చేరబడి కూర్చున్నాను. *అతని శరీరంనుంచి* వస్తున్న సువాసనలు మత్తు గొలుపుతూంటే అర్ధ నిమీలితనేత్రాలతో రోడ్డు వంక చూస్తూ కూర్చున్నాను.

నగరంలోకల్లా ఖరీదయిన పెద్ద హొటల్ ముందు కారాగింది. స్వయంగా మానేజర్ వచ్చి కారు తలుపు తెరిచాడు. భువినుండి దివికి ఎగురవేసే లిఫ్ట్‌లో రూఫ్ గార్డెన్ చేరుకున్నాను జమీందారువెంట. మా ఇరువురికోసమే అన్నట్లు అక్కడ ఏకాంతంగా ఉంది. విద్యుద్దీపాల మెత్తని వెలుగు. విరబూసిన మనో రంజిత, రేరాణుల సువాసనలు. సింహాసనం వంటి సోఫాలో అతని సరసను కూర్చోబెట్టుకున్నాడు. అంత హోదా భరించలేక తబ్బిబ్బులైపోతున్నాను.

'ఇది వైట్ జిన్. లేడీస్ డ్రింక్. తాగుతూ బిర్యానీ తీసుకో.' ఎదురు చెప్పడానికి ధైర్యం చాలలేదు. అందులోనూ అతను చిరునవ్వు నవ్వుతూ చూసేసరికి... ఆకర్షణలో అసహాయురాలినైపోయాను! కన్నులలో అందమైన అహంభావం, పెదవులపై చిలిపి చిరునవ్వు — ఎంతటి వారినైనా సమ్మోహితులను చేయగలడతను. నేనసగా ఎంత?

నిషావలన ఎరుపెక్కిన అతని చెక్కిళ్లను చూస్తూ, అంతటి గొప్పవాడు నావంటి సామాన్య స్త్రీ నెందు కింత ఆదరిస్తున్నాడా అని ఆలోచిస్తున్నాను. అప్పటికే నా మనసు కొద్ది కొద్దిగా తేలిపోతూంది జిన్ ప్రభావంతో.

'ఈ బొమ్మను అంత ఖరీదుపెట్టి ఎందుకు తీసుకున్నానో తెలుసా, సీమా?'

చిరునవ్వు బొత్తిగా అలవాటైపోయినట్లుం దాతని చిలిపి పెదవులకి.

'ప్రేమ కానుకగా ఇచ్చేందుకని చెప్పారుగా?'

'గుడ్! చురుకైన దానివి. మరి . . . ఆ ప్రియురా లెవరో తెలుసా?'

'నా కెలా తెలుస్తుంది?'

'అందమైన, అమాయికపు బొమ్మవి. ఆలోచన లేదు' నవ్వా డతను.

'ఓ కథ చెబుతాను, వింటావా?'

'ఊఁ. చెప్పండి.' కుతూహలంగా చూశాను.

'నిజానికి కథ కాదు. చిత్రమైన కల. ఓ నెల్లాళ్ల నుంచి అనుకుంటాను, ఒకే అమ్మాయి ప్రతిరాత్రి కలలోకి వచ్చి పలకరిస్తూంది. ప్రతిరాత్రీ అదే కల. అదే అమ్మాయి. కలలో అమ్మాయి — ఇలలో కనిపించ కూడదు: న్యాయంగా. కాని . . . ఈ బొమ్మలోనే ఉన్నది నా కలలోని అమ్మాయి!'


ఉచితము! స్టాకులున్నంతవరకు హిమసార్ ఆయిల్ ప్రతి సీసాతోను ఒక దువ్వెన ఉచితము. త్వరపడండి!




జుత్తు పోషణకు సరిపడినది
హిమానీ
హిమసార్
ఆయుర్వేద విధానంతో
తయారుచేయబడిన తలనూనె
గత 50 సంవత్సరాలుగా ప్రసిద్ధిగాంచినది
హిమానీ ప్రైవేట్ లి.
కలకత్తా-2

ఏజంట్లు: మెస్సర్స్. కె. కృష్ణమూర్తి అండ్ కం.,
బ్రాహ్మణ వీధి, విజయవాడ-1.

Progressive|HIMANI-19

తెల్లబోయి వింటున్నాను అతని మాటలు నమ్మశక్యంకాక.

'నా కలలోని అమ్మాయి ఈ బొమ్మ. ఈ బొమ్మలో అమ్మాయివి నువ్వు! ఔనా!' నా చెక్కిలిమీద మృదువుగా వేళ్ళతో స్పృశించి అడిగాడు.

'ఏమిటి? ఏమా మాటలు...' తడబడ్డాను. 'మీ కంటిలోకి రాగలిగేంత అందమైనదాన్ని కానని నాకు తెలుసు. పరిహాసానికైనా . . .'

'ఎవరన్నా రలా? బహుశా వాళ్లంతా అందమంటే తెలియని లంఘులై ఉంటారు. నా కళ్ళు పెట్టుకుని చూస్తే తెలుస్తుంది నువ్వెంత అందమైనదానివో. అయినా నీలోని విలక్షణమైన అందం గుర్తించడం అందరితరమూ కాదులే. కోటి కొకరికి సాధ్యపడుతుం దేమో.'

ఉలిక్కిపడ్డాను. గుర్తుందా, కిశోర్? మొదటిసారిగా మనం కలుసుకున్నప్పుడు . . . సరిగ్గా ఇలాగే అన్నారు మీరూ.

'నువ్వు నాకు కావాలి, సీమా! శాశ్వతంగా కావాలి...'

నిషాలో వశం తప్పుతున్నాడేమో అని భయంగా చూశాను.

'నమ్మలేకపోతున్నావా? నిజమే. వాస్తవం ఎప్పుడూ నమ్మగలిగేదిగా ఉండదు. నీకోసం ఎంత పరితపిస్తున్నానో నేను చెప్పలేను. నా మనసు నడిగి తెలుసుకో. నువ్వు నాకు శాశ్వతంగా కావాలి. ఈ ఐశ్వర్యమూ, హోదా, జీవితమూ — దేన్ని వదిలిపెట్టమన్నా వదిలేస్తాను నీకోసం. ఆజ్ఞాపించు, సీమా. ఇక నేను నీ అధీనంలో ఉంటాను. నువ్వు లేని నా జీవితానికి అర్థం కనిపించదు.'

కలో, నిజమో నమ్మలేకపోతున్నాను. వెర్రిగా అతని వంక చూస్తూ ఉండిపోయాను.

'ఇంకా ఎలా చెప్పమంటావు? నేనేం చేస్తే నీకు నాలో నమ్మకం కలుగుతుంది? చెప్పు, సీమా, నా కోరిక తీర్చగలనని అనవూ?'

అతని మాటలు నా చుట్టూ ఇంద్రజాలం సృష్టిస్తున్నాయి.

అత్యంతాకర్షణీయమైన జరీ తెరలు జార్చుతున్నాయి. గతంలో నేను కన్న కలలు ఒక వంక పరిపరి విధాల హెచ్చరిస్తున్నాయి. ఒక వంక ఊహలలో సుఖ స్వప్నం వంటి రంగు రంగుల భవిష్యత్తు. వీటి మధ్య అన్నిటినీ మరిచిపోతున్నాను.

మొదటినుంచీ నేను కలల మనిషిని. ఇది మీకూ తెలుసు. అతని ప్రార్థన నంగీకరిస్తే, ఎండమావుల వంటి నా కలలు నిజాలౌతాయి. కలలను నిజం చేసుకోగలిగే అదృష్టం అయాచితంగా లభిస్తున్నప్పుడు, అవకాశం చేజార్చుకోడం అవివేకమని అంతరాత్మ అదే పనిగా హెచ్చరిస్తోంది. సుఖ స్వర్గాలకి కవాటాలు తెరుచుకుంటున్నప్పుడు ప్రవేశించడానికి సందేహించటం మూర్ఖత్వ మౌతుందని మనసు ఘోషిస్తోంది. భవిష్యజ్జీవితం ఊరిస్తోంది.

అతని మాటల మృదుత్వానికి, అతనిలోని అందానికి, అహంభావానికి, ఆ చిలిపి చిరునవ్వులోని సమ్మోహన శక్తికి నా ప్రమేయం లేకుండానే లొంగిపోతున్నాను.

ఈ క్షణాలు చాలా క్రూరమైనవీ, శక్తివంతములైనవీ. నా జీవితం, నా భవిష్యత్తు తప్ప ఏమీ




చిత్రం—యామిజాల శివశంకరప్రసాద్ (భద్రాచలం)

మిగలడం లేదు నా ఆలోచనలలో. అన్నిటికంటె జీవితమే ముఖ్యమనిపిస్తోంది.

నేను . . . అతనికి లొంగిపోయాను. జీవితాంతమూ అతనితోనే గడుపుతానని వాగ్దానం చేశాను. భవిష్యత్తులో అపరిమితంగా సుఖపడతానన్న వెర్రి నమ్మకం నా చేత అలా వాగ్దానం చేయించింది.

కిశోర్! మీ చిత్రం నాలుగువేలకి అమ్ముడైంది. ఆర్థిక బాధలు తప్పిపోతాయి కనుక సుఖంగా జీవించగలరు — కళను అభివృద్ధి చేసుకుంటూ.

మీరు గీసిన ప్రత్యేక చిత్రం నా కలలను నిజం చేసింది.

నా జీవిత గమనాన్నే మార్చివేసింది. మిమ్మ ల్నెలా అభినందించడమో తెలియడం లేదు. మీ ఋణం ఈ జన్మలో తీర్చుకోలేను. ఎగ్జిబిషన్ మానేజిమెంట్ వించి డబ్బూ, మిగిలిన చిత్రాలూ తీసుకోండి.

ప్లేన్ బయలుదేరబోతూందనీ, పాసింజర్సని త్వరపడమనీ అనౌన్స్‌మెంట్.

ఏరోడ్రోమ్ లౌంజ్‌లో కూర్చుని వ్రాస్తున్నాని ఉత్తరం.

త్వరగా రమ్మంటున్నారు జమీందారు...మరి . . . గుడ్‌బై . . . సీమా.''

యావత్ప్రపంచమూ గిర్రున తిరుగుతున్నట్లనిపించసాగింది కిశోర్‌కి. ఒకే ఒక్క నేరానికి — వెయ్యి శిక్షలనుభవించవలసి వస్తున్నట్లు కూర్చున్న చోటనే కూలబడిపోసాగాడు.

కళ్ళముందు తిరుగుతున్న ప్రపంచంలో వంకీలు తగిలించిన మేకప్ సామగ్రి, ఆకుపచ్చని తలపాగా, పొడవైన పంజాబీ గడ్డమూ అతన్ని చూసి నవ్వసాగాయి!

★